క్లుప్తంగా

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



ధర్పల్లి: మండలంలోని హొన్నాజీపేట్ సొసైటీ పరిధిలోని నలుగురు డైరెక్టర్లు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు నిమ్మల మోహన్, సీరడి నరేందర్, కొత్తపల్లి విజయలక్ష్మి, మెగావత్ బీజాన్, సర్పంచ్ భగవాన్‌రెడ్డి, సుభాష్ ఉన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలి



ఇందల్వాయి: మండలంలోని తిర్మన్‌పల్లి గ్రామ పరిధిలోగల మోరివాగు నుంచి కొందరు ఇసుక వ్యాపారులు అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని, వెంటనే అధికారులు అడ్డుకోవాలని తిర్మన్‌పల్లి గ్రామస్తులు పేర్కొన్నారు. ఈమేరకు గ్రామంలో మంగళవారం వీడీసీ సభ్యులు విలేకరులతో మాట్లాడారు. పోలీసు, రెవెన్యూ అధికారులు మాముళ్లు తీసుకొని అక్రమార్కులకు సహకారం అందిస్తున్నారన్నారు. యథేచ్ఛగా జేసీబీ యంత్రాలతో ఇసుకను తోడేస్తున్నా చర్యలు తీసుకోకపోవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి, ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వారిపై చర్యలు చేపట్టి కేసులు నమోదు చేయాలన్నారు. లేదంటే కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

జాతీయ సదస్సుకు తరలిన టీఎన్‌జీవోలు



సుభాష్‌నగర్: అఖిల భారత ఉద్యోగ సమాఖ్య (ఏఐఎస్‌జీఈఎఫ్) ఆధ్వర్యంలో పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో జాతీయ ఉద్యోగ సదస్సు ఏర్పాటు చేశారు. ఈసదస్సులో పాల్గొనడానికి టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ అధ్యక్షతన సంఘ ప్రతినిధులు మంగళవారం నిజామాబాద్ రైల్వేస్టేషన్ నుంచి తరలివెళ్లారు. టీఎన్‌జీవో జిల్లా సహాధ్యక్షుడు చిట్టి నారాయణరెడ్డి, కేంద్ర సంఘం కార్యదర్శి పోల శ్రీనివాస్, సలహాదారులు ఆలకు ప్రసాద్, ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, అధ్యక్షుడు దినేష్ బాబు, అర్బన్ కార్యదర్శి జాకీర్ హుస్సేన్, నాయకులు సంజీవయ్య, ఉమా కిరణ్, విశాల్, తదితరులు ఉన్నారు.

మంత్రి జూపల్లికి సన్మానం



సుభాష్‌నగర్: నగరానికి మంగళవారం విచ్చేసిన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ (ట్రెసా) ప్రతినిధులు కలెక్టరేట్‌లో పుష్పగుచ్ఛమిచ్చి సన్మానించారు. సందర్భంగా మంత్రికి శుభాకాంక్షలు తెలియజేసి, రెవెన్యూ ఉద్యోగుల సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షుడు రమన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి, కలెక్టరేట్ ఏఓ ప్రశాంత్‌కుమార్, ప్రతినిధులు ఉన్నారు.

తైక్వాండో క్రీడాకారిణికి..



ఖలీల్‌వాడి: నగరంలోని ఎల్లమ్మగుట్టకు చెందిన వైశాఖ అక్షర నిధి ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో ప్రతిభ చాటింది. ఈసందర్భంగా నగరంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో మంగళవారం అక్షరనిధిని మాజీ మంత్రి షబ్బీర్‌అలీ సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయస్థాయిలో క్రీడాకారిణి రాణించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సంతోష్ తదితరులు ఉన్నారు.

వైభవంగా దత్త జయంతి



ఖిల్లా డిచ్‌పల్లిలో దత్తాత్రేయ స్వామివారికి దోలారోహణం నిర్వహిస్తున్న భక్తులు



వర్నిరోడ్‌లోని కృష్ణ మందిరంలో పూజలు నిర్వహిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్ సిటీ: నగరంలోని దత్తసాయి మందిరాలలో మంగళవారం దత్తత్రేయుడి జయంతి వేడుకలను భక్తులు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా దత్తత్రేయుడికి డోలారోహణం నిర్వహించి నామకరణం చేశారు. నగరంలోని గాజుల్‌పేట్, వినాయక్‌నగర్, మల్లారం తదితర దత్త మందిరాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాజుల్‌పేట్ దత్తాత్రేయ మందిరంలో, వర్ని రోడ్‌లోని కృష్ణ మందిరంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పూజలు చేశారు. అలాగే వినాయక్‌నగర దత్తత్రేయ మందిరం, నిజామాబాద్ రూరల్ మండలం మల్లారం ఆలయానికి భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయాలలో అన్నప్రసాదం వితరణ చేశారు. వినాయక్‌నగర్ దత్తత్రేయ ఆలయలో దత్తాత్రేయుడికి ఉయ్యాల సేవ, దత్తాత్రేయ అష్టోత్తర పూజ, గురుపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. గోకుల్ గోసేవ సమితి ఆధ్వర్యంలో గోపూజ, గోసేవ చేశారు. ఆలయ వ్యవస్థాపకుడు ఉప్పకాయల హరిప్రసాద్, సభ్యుడు చెన్న గంగాప్రసాద్, గోకుల్, గోసేవా సమితి అధ్యక్షుడు రాంమోహన్ ఉపాధ్యక్షుడు రాజశేఖర్, వేణు, నల్లా నగేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి శివారులోని సద్గురు రాఘవస్వామి ఆశ్రమం (పర్ణశాల)లో దత్తాత్రేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం దత్తపారాయణము, సప్తభజన కార్యక్రమం, దత్తాత్రేయ డోలారోహణము, మహాత్ముల ఉపన్యాసనములు నిర్వహించారు. సహజానంద మహరాజ్, కృష్ణానంద స్వామి, కొండ నారాయణ మహరాజ్, నాగేష్ స్వామి, మనోహర్ మహరాజ్, అవధూత లక్ష్మణ్, సత్యరామానందగిరి స్వామి, నిర్మలానందగిరి స్వామి, సచ్చిదానందగిరి స్వామి, భక్తులు పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్: మండలంలోని మాధవనగర్ సాయిబాబా ఆలయంలో దత్తాత్రేయ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయకమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



పోతున్నూర్‌లో యజ్ఞం నిర్వహిస్తున్న భక్తులు

సిరికొండ: మండలంలోని పోతున్నూర్ గుట్ట వద్ద గల దత్తాత్రేయ ఆలయంలో దత్త జయంతి సందర్భంగా స్వామి వారికి పల్లకీసేవ నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా యజ్ఞాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.



మాధవనగర్‌లోని సాయిబాబా ఆలయంలో..



వినాయక్‌నగర్‌లో..



నగరంలోని దత్తాత్రేయ ఆలయంలో..

ఆధ్యాత్మికం

మల్లన్న ఆలయ వార్షికోత్సవాలు



సిరికొండ: మండలంలోని మైలారం గ్రామంలో గల మల్లన్న ఆలయంలో వార్షిక ఉత్సవాలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా మల్లన్నకు నాగవెల్లి, పట్నాలు నిర్వహించారు. భక్తులు తడి బట్టలతో అగ్ని గుండాల నుంచి నడిచి, ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. ఒగ్గు కళాకారులు మల్లన్న కథ పారాయణం చేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.

మల్లన్నకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



డిచ్‌పల్లి: మండలంలోని కొరట్‌పల్లి గ్రామంలో మంగళవారం యాదవసంఘం ఆధ్వర్యంలో జరిగిన మల్లన్న జాతర వేడుకల్లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా మల్లన్నస్వామికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంఘం సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందజేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నాయకులు అమృతాపూర్ గంగాధర్, ముప్ప గంగారెడ్డి, కంచెట్టి గంగాదర్, వాసు, ధర్మాగౌడ్, శ్రీనివాస్, సాయరెడ్డి, జహుర్, బాబీ, గంగారెడ్డి, గంగారాం, ధర్మయ్య, గణేష్, ప్రవీణ్, మహిపాల్, రమేష్, వినయ్ పాల్గొన్నారు.

కోదండ రామాలయంలో..

నిజామాబాద్ సిటీ: నగరంలోని న్యాల్‌కల్ రోడ్ లోగల కోదండ రామాలయంలో మంగళవారం రాజరాజేశ్వరి అన్నదాన సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ హాజరై ఆలయంలో పూజలు నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు కొమ్మ సుధాకర్, ఉపాధ్యక్షులు మోటూరి వెంకటేశం గుప్తా, ప్రధాన కార్యదర్శి కొండ నాగేంధర్ గుప్త, కోశాధికారి రాజు గుప్త, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నరసింహ స్వామిని దర్శించుకున్న ఎంపీ



ధర్పల్లి: మండల శివారులోని మద్దుల్ అటవీ ప్రాంతంలోగల లక్ష్మీనరసింహస్వామి జాతర ఉత్సవాల్లో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

గణపతి ఆలయంలో అన్నదానం ప్రారంభం



నిజామాబాద్ సిటీ: నగర శివారులోని శృంగేరి శారదాపీఠ అనుబంధం శ్రీ లక్ష్మీ గణపతి మహా ఆలయంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బ్రహ్మశ్రీ డాక్టర్ టి అరుణ్‌కుమార్ శర్మ ప్రారంభించారు. ఇకనుంచి ప్రతి మంగళవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు భక్తుల సౌకర్యార్థం అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే ఆలయ ఆవరణలో గోశాల షెడ్డు, స్టోరేజ్ గదులకు భూమిపూజ చేశారు. ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబరి మోహన్ కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

రాములోరి అక్షింతల శోభాయాత్ర



సిరికొండ: మండలంలోని చిన్నవాల్గోట్ గ్రామంలో మంగళవారం అయోధ్య రాములోరి అక్షింతలతో శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో శోభాయాత్రకు స్వాగతం పలికారు. గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా వీర్ బల్ దివస్

నిజామాబాద్ సిటీ: నగరంలోని గాజుల్‌పేట్ గురుద్వార్‌లో మంగళవారం వీర్ బల్ దివస్ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొని, మాట్లాడారు. దేశం కోసం తన నలుగురు కొడుకులను కోల్పోయిన గురుగోవింద్ సింగ్ దేశభక్తిని కొనియాడారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య, గురుద్వారా సాహెబ్ కమిటీ అధ్యక్షుడు రాజ్ సింగ్, కార్యదర్శి గోవింద్‌సింగ్, మాజీ అధ్యక్షుడు దర్శన్‌సింగ్ సోకి, జస్పాల్ సింగ్, చరణ్‌జిత్‌సింగ్, మున్నుసింగ్, గ్రంథి సోన్‌సింగ్, జితేందర్‌సింగ్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్‌పాల్

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న అధికారులు

నిజామాబాద్ రూరల్: మండలంలోని కేశాపూర్ గ్రామంలో మంగళవారం కేంద్రప్రభుత్వం చేపట్టిన 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏపీవో పద్మ ప్రత్యేక సమావేశం నిర్వహించి, మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలు కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఆయుష్మాన్ భారత్, జీవన్‌జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్షయోజన, అటల్ పెన్షన్ యోజన, పీఎం స్వానిధి, ఉజ్వల యోజన వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పథకాలపై అనుమానాలు ఉంటే గ్రామా కార్యదర్శిని సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ యాత్ర సమావేశాలు జనవరి 4వరకు కొనసాగుతాయని తెలిపారు. కార్యక్రమం క్యాలెండర్లను ఆవిష్కరించారు. అంతకుముందు అధికారులతో కలిసి 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' ప్రతిజ్ఞ చేశారు. సర్పంచ్ మల్లె వనిత, పంచాయతీ సెక్రెటరీ విష్ణు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

న్యాల్‌కల్‌లో..

మోపాల్: మండలంలోని న్యాల్‌కల్ గ్రామంలో మంగళవారం సర్పంచ్ గంగాప్రసాద్ అధ్యక్షతన 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శి మల్లేష్, ఇతర శాఖల అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు వర్తింపజేస్తున్నామని తెలిపారు. ఉపసర్పంచ్ సతీష్‌కుమార్, వైద్యారోగ్యశాఖ అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

పూలే జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

తెయూ(డిచ్‌పల్లి): భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను విజయవంతం చేయాలని తెలంగాణ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం నాయకులు పిలుపునిచ్చారు. తెయూ క్యాంపస్ సెంట్రల్ లైబ్రరీ ఎదుట మంగళవారం 'భారతీయ ఛత్రపతి పూలే జాగృతి– బీసీ విద్యార్థి సంఘాల ఐక్యవేదిక' ఆధ్వర్యంలో వచ్చే నెల 3న నిర్వహించనున్న పూలే జయంతి ఉత్సవాల కరపత్రికలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. జయంతి ఉత్సవాల్లో భాగంగా జనవరి 2న విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ ప్రోగ్రాం, చిత్రలేఖనం, వేషధారణ, పాటల పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు 95733 85794 (లక్ష్మీనారాయణ), 84659 69793 (సురేష్), 85209 09484 (అనిల్‌నంద)ను సంప్రదించాలని కోరారు. నాయకులు సుజాత, శిరీష, నరేష్, మల్లేష్, సాయి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న తెయూ బీసీ విద్యార్థి సంఘం నాయకులు

పేదలకు సంక్షేమ పథకాలు అందించాలి

ఆర్మూర్‌టౌన్: ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందేవిధంగా పక్కాగా సర్వే నిర్వహించాలని సీపీఎం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేశ్ అన్నారు. పట్టణంలోని యానంగుట్ట సుందరయ్య కాలనీలో సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇండ్లు లేని పేదలకు ప్రభుత్వం ఇంటి స్థలం అందించడంతోపాటు ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షల రుణం ఇవ్వాలన్నారు. ఇప్పటికే ప్రభుత్వ స్థలాల్లో వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని, అర్హులైన పేదలందరికీ పెన్షన్ వెంటనే విడుదల చేయాలని కోరారు. సమావేశంలో సీపీఎం నాయకులు కుతాడి ఎల్లయ్య, భూమన్న, వెంకట్ నారాయణ, కుల్దీప్ శర్మ, సాయిలు, నదీం, మస్రద్ బేగం, తిరుపతి, భగవాన్, కిషన్, కుంతబాయి, యమునా, ఫిరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఆర్మూర్‌లో సినిమా సందడి



ఆర్మూర్‌టౌన్: పట్టణంతోపాటు మండలంలోని మంథని, ఆలూర్ మండల కేంద్రంలో గత రెండు రోజులుగా సినిమా షూటింగ్ కొనసాగుతున్నది. జిల్లా కేంద్రానికి చెందిన దర్శకుడు అభిలాష్‌రెడ్డి స్వీయ దర్శకత్వంలో సప్తగిరి, ప్రియాంకశర్మ నటిస్తున్న సినిమాకు సంబంధించిన చిత్ర సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఓ పాటకు సంబంధించిన సన్నివేశాన్ని చిత్రీకరించారు. పట్టణ వాసులు హీరో సప్తగిరితో సెల్ఫీలు తీసుకోవడానికి ఎగబడ్డారు.

ప్రజావ్యతిరేక విధానాలను మానుకోవాలి

పెర్కిట్(ఆర్మూర్): ప్రధాని నరేంద్రమోదీ ప్రజావ్యతిరేక విధానాలను మానుకోవాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసు, భూమన్న అన్నారు. మామిడిపల్లిలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకు వచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తోందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను అదాని, అంబానీలకు ధారదత్తం చేసి కార్మికుల ఉపాధి, భద్రతను దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. నాయకులు బీ సూర్యశివాజీ, జెల్ల మురళి, ఎండీ ఖాజామొయినుద్దీన్, జేపీ గంగాధర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో శివశక్తి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని చాటాలని, ఇలాంటి టోర్నమెంట్‌లు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పద్మ, మాజీ సర్పంచ్ ముస్కు భూమేశ్వర్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధర్, వీడీసీ సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

సీపీఐ ఆవిర్భావ దినోత్సవం



రుద్రూర్: సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ నాయకులు కోటగిరి మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలకు సామాజిక సమానత్వం, భూ సంస్కరణలు, అట్టడుగు వర్గాలకు సామాజిక న్యాయం కోసం పార్టీ ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. పోరాటాలు, ఉద్యమాలతో కార్మికుల హక్కులు సాధించడంతోపాటు ప్రజాసమస్యలను పరిష్కరించిందన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఎ.విఠల్‌గౌడ్, నాయకులు నల్ల గంగాధర్, రాజు, నగేశ్, శరత్, శివరాజు, రహీం, ఇమ్రాన్ పాల్గొన్నారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	40	60
బెండకాయ	70	100	పచ్చిమిర్చి	50	75
జీరకాయ	60	90	దోసకాయ	20	40
దొండకాయ	45	75	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	40	70	గోబిగడ్డ	20	40
కాకరకాయ	30	50	గోబిపువ్వు	40	60
వంకాయ	20	40	బీట్‌రూట్	30	60
పాలకూర	30	50	కరివేపాకు	60	80
మెంతికూర	70	100	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	50	80	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	63,150	వెండి (కిలో)	77,800
22 క్యారెట్స్	58,228		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2	డంకీ(హిందీ) 9.30, 4.15, 10.30; హాయ్ నాన్న(తెలుగు) 7.25
స్క్రీన్-3	సలార్(తెలుగు) 9.25, 12.45, 4.05, 7.25, 10.45

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సలార్(తెలుగు) 8.00, 11.35, 3.10, 6.45, 10.20
స్క్రీన్-2	సలార్(తెలుగు) 8.30, 12.05, 3.40, 7.15, 10.50
స్క్రీన్-3	సలార్(తెలుగు) 6.40, 11.00; ఆక్వామెన్2(ఇంగ్లీష్-3డీ)-10.15,8.15; హాయ్ నాన్న(తెలుగు)-1.00; యానిమల్(తెలుగు)-4.15
స్క్రీన్-4	డంకీ(హిందీ) 9.20, 12.40, 4.00, 7.20, 10.40
దేవి	సలార్(తెలుగు)
నటరాజ్	యానిమల్(హిందీ)
లలితామహల్	సలార్(తెలుగు)
విజయ్	సలార్(తెలుగు)